పద్మారావు గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మైనార్టీ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కవాడిగూడ, మే 11 : సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ముషీరాబాద్ మైనార్టీ సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. శనివారం ముషీరాబాద్‌లోని కశిష్ ఫంక్షన్ హాల్‌లో పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ముషీరాబాద్ నియోజక వర్గం మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మతసామరస్యాన్ని కాపాడిందని, ఇచ్చిన హామీలను విస్మరించడంలో ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలకు అంబాసిడర్‌గా నిలిచారన్నారు. తమకు 10 నుంచి 12 ఎంపీ సీట్లు గెలిస్తే మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారని.. బడే బాయ్ మోడీ, చోటే బాయ్ రేవంత్ రెడ్డి ఇద్దరూ ఒక్కటేనని అన్నారు.

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


మాజీ మంత్రి కేటీఆర్‌కు దట్టీ కడుతున్న ముస్లిం నాయకుడు

అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే ఓటు వేయాలి

గాంధీనగర్‌లో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

బాగ్‌లింగంపల్లిలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, మే 11 : సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రజలను కోరారు. శనివారం గాంధీనగర్‌లో నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. తెలంగాణ సాధించడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేసిన బీఆర్ఎస్‌కే ఓటు వేయాలన్నారు. యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్ , మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్, ముచ్చకుర్తిప్రభాకర్, ఇన్‌చార్జిలు మాధవ్, బొట్టు శ్రీను, నాయకులు ముఠా నరేశ్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, ముఠా శివసింహ, శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, పాశం రవి, ఎం. పద్మ, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

– బాగ్‌లింగంపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి, దామోదర్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

భోలక్‌పూర్ రంగానగర్‌లో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు

కవాడిగూడలో బైక్ ర్యాలీలో పాల్గొన్న మహిళా నాయకులు

బీఆర్ఎస్ గెలుపు ఖాయం..

బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, ఇన్‌చార్జి సీహెచ్. ఆనంద్‌కుమార్ గౌడ్

మెహిదీపట్నం, మే 11 : బీఆర్ఎస్ గెలుపు ఖాయమని మాజీ హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారం ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా మాజీ హోం మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ హోంమంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని,ప్రజలు ఈ ఎన్నికల్లో తమ రుచి చూపించడం ఖాయం అని జోస్యం చెప్పారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు, నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ , నాయకులు అర్షద్ అలీ, బాసిత్, ప్రదీప్ కుమార్ అగర్వాల్, శ్రీధర్ సాగర్, లక్ష్మీనారాయణ, మెట్టు నట్ రాజ్,అబ్దుల్ కలీం, అమీన్, అభిషేక్‌రాజ్ పాల్గొన్నారు.

ఖాజా మాన్షన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

జోరుగా బీఆర్ఎస్ బైక్ ర్యాలీ..

శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ నాంపల్లి నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీతో ముగించింది. మాసాబ్‌ట్యాంక్‌లో బైక్ ర్యాలీని ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు, నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. మాసాబ్‌ట్యాంక్, అహ్మద్ నగర్, పోచమ్మ బస్తీ, మెహిదీపట్నం , ఆసిఫ్‌నగర్, మల్లేపల్లి, రెడ్‌హిల్స్ డివిజన్లలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

● ఎమ్మెల్యే వెంకటేశ్ నేతృత్వంలో ముమ్మర ప్రచారం

బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు

అంబర్‌పేట / కాచిగూడ, మే 11 : ఎన్నికల ప్రచారం ఆఖరి రోజు శనివారం జోరుగా సాగింది. నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఎమ్మెల్యే, పార్టీ నాయకులు నియోజకవర్గం మొత్తం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల ఇన్‌చార్జి దాసోజు శ్రావణ్, కార్పొరేటర్లు ఈ.విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మవెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాగ్‌అంబర్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ పద్మవెంకటరెడ్డి

గోల్నాక ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

‘ కేసీఆర్ తెలంగాణను అగ్రగామిగా నిలిపారు ’

పద్మారావుకు మద్దతుగా.. బీఆర్ఎస్ నాయకులు

కాచిగూడ, మే 11 : ప్రణాళికా బద్ధంగా తెలంగాణను అభివృద్ధి చేసి, దేశంలోనే అగ్రగామిగా మాజీ సీఎం కేసీఆర్ నిలిపారని డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్ అన్నారు. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని నింబోలిఅడ్డా, మోతిమార్కెట్, కుద్బిగూడ, మోతిమార్కెట్, చెప్పల్‌బజార్, లింగంపల్లి, టూరిస్ట్ జంక్షన్, బర్కత్‌పుర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఓం ప్రకాశ్‌యాదవ్, డాక్టర్ శిరీషాయాదవ్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, కె.సదానంద్, తుమ్మల నర్సింహారెడ్డి, శేషుపేరి, మహేశ్ కుమార్, బబ్లూసింగ్, అంటోని, బబ్బి, పల్లవి, ప్రతిభ, మహేందర్, గిరిధర్‌గౌడ్, కిశోర్, శ్రీశైలం పాల్గొన్నారు.

చెప్పల్‌బజార్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

● అడిక్‌మెట్‌లో బైక్ ర్యాలీ..

సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలంటూ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. – ముషీరాబాద్

● డీఆర్సీ సెంటర్‌ను సందర్శించిన కమిషనర్

కార్వాన్ నియోజకవర్గం డీఆర్సీ సెంటర్‌ను శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో ఏర్పాట్లను పరిశీలించి స్పెషల్ ఆఫీసర్ శ్రీవాత్సవతో చర్చించారు. ఏఆర్వో డిప్యూటీ కమిషనర్ శశిరేఖ పాల్గొన్నారు. – మెహిదీపట్నం

● కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ శిరీషా ఓంప్రకాశ్‌యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని శనివారం లింగంపల్లిమైనర్‌పట్టి ప్రాంతాల్లో కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. డివిజన్ అధ్యక్షుడు భీష్మాదేవ్ తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ, మే 11

● బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలి..

శనివారం గోల్నాక వెజిటేబుల్ మార్కెట్, తిలక్‌నగర్ ప్రాంతాల్లో పద్మారావుగౌడ్‌కు మద్దతుగా కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ నాయకుడు గోనె ప్రదీప్‌రావు ఇంటింటికీ ప్రచారం చేశారు. శ్రీనివాస్‌రెడ్డి, నాగేందర్, వెంకట్ పాల్గొన్నారు. – కాచిగూడ, మే 11

● కార్వాన్‌లో బీఆర్ఎస్ ప్రచారం

హైదరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతుగా శనివారం కార్వాన్ నియోజకవర్గంలోని లంగర్‌హౌస్, గుడిమల్కాపూర్ డివిజన్లలో పార్టీ నాయకులు గున్నాల రంగారెడ్డి, అంబటి శ్రీనివాస్, సత్యనారాయణగౌడ్, ఆరెళ్ల జగదీశ్ యాదవ్, కృష్ణదాస్ ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. – మెహిదీపట్నం

● టోలిచౌకిలో ఎంఐఎం ..

ఎంఐఎం ప్రచారాన్ని టోలిచౌకిలో ముగించింది. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ సాయంత్రం 5 గంటల వరకు ప్రచారం నిర్వహించారు. పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశమై పోలింగ్ సరళిని పెంచాలని సూచనలు చేశారు. ఓటరు స్లిప్‌లు పంచే కార్యక్రమాన్ని యువ నాయకులకు అప్పగించారు. పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ గెలుపు ఖాయం అని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. – మెహిదీపట్నం

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్ ..

ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సై రవికుమార్, సిబ్బంది

కాచిగూడ, మే 11 : అర్హులందరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కాచిగూడ డివిజన్ ఏసీపీ వి.రఘు విజ్ఞప్తి చేశారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం లింగంపల్లి ఎక్స్‌రోడ్, చెప్పల్‌బజార్, మహంకాళి ఆలయం, మోతి మార్కెట్, నింబోలిఅడ్డా వరకు ప్రధాన రోడ్లపై పోలీసులతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సైలు పి.రవికుమార్, మహంకాళి, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

మాట్లాడుతున్న జన సేవా సంఘ్ సంస్థ ప్రతినిధులు ఆర్.పి.సింగ్, బినీత్ కుమార్ సింగ్

రవీంద్రభారతి, మే 11 : బాచుపల్లిలో జరిగిన ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని జనసేవా సంఘ్ సామాజిక సేవా సంస్థ ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.పి. సింగ్, ప్రధాన కార్యదర్శి రాజీవ్‌రంజన్ బేవ్, కోశాధికారి బినీత్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం గోడ కూలి ఉత్తరాదికి చెందిన ఏడుగురు కూలీలు మృతి చెందారని, కొందరు తీవ్రంగా గాయపడ్డారన్నారు. మృతుల కుటుంబాలకు సంఘ్ తరఫున ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేస్తున్నామన్నారు. బిల్డర్‌పై చర్యలు తీసుకోవాలని, ఎక్స్‌గ్రేషియాతోపాటు గాయపడ్డ వారికి ఆర్థిక సాయం, ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఎల్.ఎమ్. చౌదరి, పరమానంద శర్మ, మదన్‌లాల్ , ఎండీ మునవార్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

చిక్కడపల్లి, మే 11 : అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవోపా (ఆర్యవైశ్య అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) విజ్ఞప్తి చేసింది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో అవోపా కార్యాలయంలో శనివారం మావేశంలో నగర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రేణుగకుట్ల నమశ్శివాయ, ఎం.రవిగుప్తా, కోశాధికారి మాకం బధ్రీనాథ్ మాట్లాడుతూ.. వరుసగా సెలువులు వచ్చినా.. 13న సోమవారం ఎండ తీవ్రంకాక ముందే ఓటు వేయాలని సూచించారు. ఓటు వేసి భారతదేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగేలా..

జి. విజయ్‌కుమార్ ఇన్‌స్పెక్టర్

సుల్తాన్‌బజార్, మే 11: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా ప్రతిఒక్క రూ సహకరించాలని బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ జి.విజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఇన్‌స్పెక్టర్ పీఎస్‌లో విలేకరులతో మాట్లాడారు. 13న పోలింగ్ సందర్భంగా పీఎస్ పరిధిలోని 19 పోలింగ్ కేంద్రాల్లో మూడు సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించామన్నారు. స్థానిక పోలీసులతో పాటు అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు పటిష్టం చేశామని తెలిపారు. అధికారులతో సమన్వయం చేసుకొని ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్మ్ లైసెన్స్ కలిగి ఉన్న పది మందితో డిపాజిట్ చేయించామని తెలిపారు. ఓటర్లు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

నల్లకుంట డివిజన్ నర్సింహ బస్తీలో..

నల్లకుంట డివిజన్ నర్సింహ బస్తీలో బీఆర్ఎస్ నాయకులు భూపతినాథ్, రాజేశ్వర్‌రావు ప్రచారంలో చివరి రోజు శనివారం ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కరపత్రాలను అందజేస్తూ పద్మారావును గెలిపించాలని కోరారు. – అంబర్‌పేట

ముగిసిన ప్రచార పర్వం.. రేపు పోలింగ్

-ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు

- మద్యం దుకాణాల మూసివేత

అబిడ్స్, మే 11 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రచార పర్వం ముగిసింది. 13 న ఎన్నికలు నిర్వహించనుండడంతో శనివారం సాయంత్రం 6 గంటల వరకు ప్రచార గడువును విధించడంతో చివరి రోజు అన్ని పార్టీల అభ్యర్థులు సెగ్మెంట్ల వారీగా బైక్ ర్యాలీలను నిర్వహించి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. సోమవారం ఎన్నికలు నిర్వహించనుండడంతో ఎన్నికల కార్యకలాపాలు ఊపందుకున్నాయి. గోషామహల్ సెగ్మెంట్ పరిధిలోని ఓటర్లకు మొత్తం 235 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిరించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు వి.విక్టర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఎస్ విద్యాధర్ పర్యవేక్షణలో ఏర్పాట్లు సాగుతున్నాయి. మొత్తం 21 సెక్టార్లుగా విభజించి తెలంగాణ మహిళా యూనివర్శిటీలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ద్వారా ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలించే కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టనున్నట్లు వివరించారు. 3000 మంది సిబ్బందితో ఈ ఎన్నికలను సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సోమవారం ఉదయం ఐదున్నర గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రారంభమౌతుందని సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్‌రూంలో భద్ర పర్చనున్నట్లు వారు తెలిపారు.

వైన్ షాపులకు సీల్ వేయిస్తున్న ధూల్‌పేట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు

మద్యం దుకాణాలు క్లోజ్ ..

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం మద్యం దుకాణాలను మూసి వేశారు. సోమవారం సాయంత్రం ఆరు గంటలకు తిరిగి మద్యం దుకాణాలు తెరుచుకోనున్నాయి. ధూల్‌పేట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జె.మధుబాబు నేతృత్వంలో ఎస్సైలు, సిబ్బంది అన్ని మద్యం, బార్ల వద్దకు వెళ్లి సీజ్ చేశారు. ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ధూల్‌పేట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

ఓటింగ్‌లో పాల్గొనాలి..

కవాడిగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క ఓటరు బాధ్యతాయుతంగా ఓటింగ్‌లో పాల్గొనాలని ట్రస్మా ప్రధాన కార్యదర్శులు ఎస్ఎన్ రెడ్డి, ఎన్. రమేశ్ రావు పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ విద్యా సంఘం(ట్రస్మా) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో విద్యా సంస్థల యాజమన్యాలతో కలిసి మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన దేశాల సరసన మనం నిలబడాలంటే మంచి నాయకులను ఎన్నుకోవాలని అన్నారు. సమావేశంలో ట్రస్మా అధికార ప్రతినిధి చింతల రాంచందర్, ప్రధాన సలహాదారు కడారి అనంతరెడ్డి, సలహాదారు ఎస్. రాంరెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు


సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్ర

కవాడిగూడ, మే 11 : రాజకీయ లబ్ధికోసం బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయ మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ నగర యువజన విభాగం నాయకుడు రవీంద్ర కోక అన్నారు. ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే మీ ఓటు వృథా అవుతుందని ఆయన పేర్కొన్నారు. శనివారం బోలక్‌పూర్‌లో విలేకరుల సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ర్యక్రమంలో నాయకులు గజ్జెల వినయ్, భూతముల ఆంజనేయులు, ఆంజనేయులు, రాముగౌడ్, కొమ్ము రాజేశ్, చంద్రకాంత్, శ్యామ్ గౌడ్, భరత్ పాల్గొన్నారు.

గంజాయి పెట్టిన ముగ్గురి అరెస్ట్

మెహిదీపట్నం, మే11 : గోల్కొండకు చెందిన ఇమ్రాన్ ఖాన్ అలియాస్ లడ్డు ఖాన్ కారులో వారంరోజుల క్రితం మోయిస్, మాజిద్, సలాం గంజాయి పెట్టి సీసీఎస్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీసీఎస్ పోలీసులు విచారణ చేపట్టిన నేపథ్యంలో ఇమ్రాన్‌ఖాన్ సీసీ కెమెరాలను పరిశీలించాలని కోరగా.. వాటిని పరిశీలించిన పోలీసులకు ఫిర్యాదు చేసిన ముగ్గురు కారులో గంజాయి పెడుతూ సీసీ కెమెరాలకు చిక్కారు. శనివారం గోల్కొండ పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.